


# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్

RNI - APTEL/2013/48347

EDITOR: S. NAGESWARAO (Jeevan)

Email : rcf2011mnm@gmail.com

# REAL CHRISTIAN FAMILY

Beside Latha Hospital, C/o Heaven Way Bible House, Old Gajuwaka ,Visakhapatnam-26, A.P. Cell:9396235152



హెవెన్ వే బైబిల్ హౌస్

క్రైస్తవులకు అవసరమైన అన్ని రకాల వస్తువులు లభించును

అన్ని రకాల

- బైబిల్స్
- సాహిత్యం
- గిఫ్ట్ ఆర్టికల్స్
- మ్యూజికల్స్ ఐటమ్స్
- ప్రభు రాత్రి సామగ్రి
- సి.డిస్, డి.వి.డిస్ మొ॥ లభించును

న్యూఇయర్ శుభాకాంక్షలు

లతా హస్పటల్ ప్రక్కన, హెవెన్ రోడ్, పాతగాజువాక, విశాఖ-26

Cell : 9542786220, 8978943534



Published from VISAKHAPATNAM | సంపుటి : 2 | సంచిక : 12 | ఎడిటర్ : ఎస్. నాగేశ్వరరావు(జీవన్) | 2014 డిశంబర్ | పేజీలు : 8 | ₹ : 10/-


## ప్రారంభమైన ప్రతికూలతలు

### ఓ క్రైస్తవ్యమా కాస్త జాగ్రత్త !

**ఇండియా న్యూస్ లింక్ :-** క్రైస్తవులకు దుర్దినములు ఆరంభము అయినట్లుగానే ఉంది ప్రస్తుత పరిస్థితి. సెల్‌ఫోన్స్‌లో, ఫేస్‌బుక్‌లో, యూట్యూబ్‌లో ఎక్కడ చూసినా బైబిల్ ముద్రణ ఆపి వేయుటకు ఆర్డర్స్ జారీ చేయబడ్డాయంటూ మెస్సేజ్‌లు కదలాడుతున్నాయి. కొన్ని చోట్లయితే చర్చిలపై బాంబుల దాడి జరిపించి భీభత్సం సృష్టిస్తున్నారు. మరికొన్ని చోట్ల బలవంతముగా ఇప్పటికే క్రైస్తవులుగా ఉన్న కొంతమందిని భయాభ్రాంతులను చేసి మరలా మునుపటి స్థితికి మార్చివేయబడిన పరిస్థితులు అనేకము. ఇలా చెప్పుకుంటూ పోతే మనకు తెలిసినవి కొన్ని అయితే, తెలియనివి చాలా ఉన్నవి. ఎవరి వలన ఈ పరిస్థితులు కల్గుచున్నాయి అనే విషయం అందరికి తెలిసింది. ఆ పరిస్థితులను కలుగజేయు వారిపై కోపించుట కంటే అంత్యదినములు ఆరంభమయ్యాయన్న విషయాన్ని గుర్తించి ఇప్పటి నుంచియైనా దేవుని యందు భయము, భక్తి కల్గి నరకానికి చేర్చే పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, పరలోకానికి చేర్చే పరిపూర్ణ మార్గమైన యేసుక్రీస్తు మార్గాన్ని ఎరిగి, పరిపూర్ణ, పరిశుద్ధ జీవితాన్ని కల్గి జీవించుటకు స్థిరముగా ప్రయత్నించు - అంతేకాక ఇతరులను కూడా నిత్యరాజ్యమునకు చేర్చాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తించి ఆలాగున చేసి తండ్రియైన దేవుని చిత్తాన్ని జరిగించి, దేవుని మహిమపరచి, దైవాశీర్వాదములు పొందండి.

## యూత్ క్రిస్మస్ వేడుకలో

### క్రిస్మస్ సందేశాన్నందిస్తున్న ఎడిటర్

**విశాఖపట్నం న్యూస్ లింక్ :-** విశాఖలోగల అల్లూరి సీతారామ రాజు కాలని నందుగల యూత్ రివైవల్ ఫైర్ మినిస్ట్రీస్ వారు నిర్వహించిన యూత్ క్రిస్మస్ వేడుకలో మన ఎడిటర్ జీవన్ గారు



ఉజ్జీవముతో కూడిన సందేశానందించారు. వచ్చిన యౌవ్వనులంతా నూతన ఉత్సాహముతో ఆనందించారు. సుమారు 200 మంది యౌవ్వనులను ఆత్మీయంగా నడిపిస్తున్న పాస్టర్.రాజు గారు అధ్యక్షతన ఈ కార్యక్రమము ఘనముగా జరిగింది.

## పాఠకులకు మనవి

ప్రభువు నందు ప్రియమైన పాఠకులకు ప్రేమతో వ్రాయునది. ప్రియ పాఠకులారా దేవుని మహా కృపను బట్టి, 2011 మార్చి మాసములో పుట్టిన ఈ పత్రిక నాటి నుంచి మీలో అనేకులకు కంటిన్యూగా పంపిస్తున్నాము. ఇంకొందరికి 2012 నుంచి, 2013 నుంచి, 2014 నుంచి పంపిస్తూనే ఉన్నాము. అయితే మీలో కొందరు పత్రికకు చందా డొనేషన్ రూపములో చెల్లించారు. అవి కూడా ఒక్క సంవత్సరానికి మాత్రమే. ప్రియులారా! దయతో గమనించండి. ఒక నెల పత్రిక తయారుచేయుట వెనుక విపరీతమైన ప్రయాస ఉంటుంది. రాత్రనక, పగలనక కష్టించి, ప్రార్థించి, ఆర్టికల్స్ సిద్ధపరచి, న్యూస్‌ను సమకూర్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పత్రిక సిద్ధపరచడం ఒక వంతు అయితే దానిని ప్రింట్ చేయుటకు వేలాది రూపాయల ఖర్చు చేస్తున్నాము.

ఎందుకు ఇదంతా వినిపిస్తున్నానంటే దయతో మీరు మా ప్రయాసను గుర్తించి ప్రోత్సహిస్తారని, అది కూడా జాలితో కాదు, మీరు పత్రికను పొందుకుంటున్నారు. కాని దానికి మూల్యం చెల్లించడం లేదు. దయచేసి వచ్చే జనవరి నుంచియైన రెన్యూవల్ చేసుకోండి. మరోమాట మీ కిష్టము లేకపోతే వద్దని చెప్పేయండి.

**మరొక అవకాశం :** మీకు పత్రిక ఆశీర్వాదకరముగా ఉండి, పొందాలనే ఆశ ఉండి మీరు మూల్యము చెల్లించలేని స్థితిలో ఉంటే అది మాకు తెలియజేయండి. దానికి మేము సహకరించ ప్రయత్నిస్తాము.

దీనిని తప్పుగా గాక మమ్మును అర్థము చేసుకొని పత్రికాభివృద్ధికై మీ అనుదిన ప్రార్థనలో జ్ఞాపకము చేసుకుంటూ, అలాగే మీ ధర్మాన్ని జరిగించి ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాము.

**గమనిక :** మీరు సంవత్సరానికి గాను చెల్లించే రూ. 200/- లు పత్రిక ఖర్చు పోగా ఏదైనా మిగిలితే అవి జె.సి.హోమ్ లో పోషించబడుచున్న అనాధ పిల్లల పోషణ కొరకు ఉపయోగించడమౌతుంది.

ఈ నెల పుట్టినరోజు, పెండ్లిరోజు జరుపుకుంటున్న వారికి

### ఈ నెల వాగ్దానం

"నేను మీకు ఖ్యాతిని, మంచిపేరును తెప్పింతును."

- జెఫన్యా 3 : 20.

## "రియల్ క్రిస్టియన్ ఫ్యామిలీ'

మంత్లీ న్యూస్ పేపర్ సబ్‌స్క్రిప్షన్

**"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలీ"** అనే ఈ మంత్లీ న్యూస్ పేపర్ మీకు నచ్చితే! నచినవి-అందరికి చెప్పండి, నచ్చకపోతే నచ్చనిది-మాకే చెప్పండి. ఈ పత్రిక ప్రతి నెల పోస్టు ద్వారా పొందవచ్చు. అంతేకాకుండా ఎస్.ఎమ్.ఎస్, ఫోన్, ఈమెయిల్, ఫేస్‌బుక్ ద్వారా కూడా కోరవచ్చు.

ఎస్.ఎమ్.ఎస్ : **9396235152**, ఫోన్ : **9542786220**,
ఈమెయిల్ : rcf2011mnm@gmail.com,
ఫేస్‌బుక్ : nava jeevan kumar.
అతి త్వరలో వెబ్‌సైట్ ద్వారా కూడా పొందవచ్చు.


### లోపలి పేజీల్లో...

యేసును గురించి ప్రముఖుల సాక్ష్యం - 2లో

అభివృద్ధి చూడాలంటే 4 లో...

జీవించుటకు... జయించు - 5లో

X-Mas అని అనకూడదు! ఎందుకు?- 6లో

వచ్చే సంచికలో...

న్యూఇయర్ విశేషాలు


## X-Mas అని అనకూడదు! ఎందుకు?

క్రిస్మస్ సమయంలో మనకు కనబడే గ్రీటింగ్ కార్డుల మీద, స్టార్స్ మీద, బ్యానర్స్ మీద Happy X-Mas అని కనబడుతూ ఉంటుంది. Happy Christmas అని కదా ఉండాలి X-Mas అని ఉందేమిటి? అనే సందేహం కొంతమందికి మాత్రవే కలుగుతుంది. Christmas కి ఉన్న మరొక పేరు X-Mas అని చాలామంది సర్దుకుపోతుంటారు. మరికొంత మంది ఇంకా ముందుకు వెళ్ళి Happy X-Mas అని తోటి మిత్రులకు, బంధువులకు, ఆత్మీయులకు శుభాకాంక్షలు చెబుతారు. ఇంతకీ Christmas, X-Mas అని ఎందుకు పలుకుతున్నారు? దానికి సమాధానం చూద్దాం.


- మిగతా 6వ పేజిలో....



రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

పాఠకులకు, ప్రకటనదారులకు, శ్రేయోభిలాషులకు, జె.సి.హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు,

నూతన సంవత్సర శుభాకాంక్షలు



మీ ఎడిటర్

రియల్ క్రిష్టియన్ ఫ్యామిలీ పాఠకులకు, ప్రకటనదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

# యేసు లాగ

### జీవిద్దామా!...




హాయ్ పిల్లలు! క్రిస్మస్ ఎలా జరుపుకున్నారు? ఓ చాలా బాగా జరుపుకున్నాం అనేగా మీ సమాధానం. చాలా సంతోషము. పిల్లలు మరి గత సంచికలో శ్యామ్, జోయసన్‌ల వలె ఎవరైనా చేసుకున్నారా? ఎవరైనా అలా చేసుకొని ఉంటే మాకు ఉత్తరము ద్వారా లేదా ఫోన్ ద్వారా తెలుపండి – మీ ఫోటో కూడా పంపండి వాటిని మన పేపర్‌లో ప్రింట్ చేస్తాము.

సరే పిల్లలు! న్యూఇయర్ కబుర్లు ఏమిటి? న్యూఇయర్‌లోనైనా దేవునితో కలిసి, దేవునికి ఇష్టమైన బిడ్డలుగా జీవించడానికి నిర్ణయము తీసుకున్నారా? అయితే చాలా సంతోషమే. ఎందుకంటే యేసు ప్రభువు పుట్టింది మొదలుకొని ఎలా జీవించాడో తెలుసా? అదే ఈ సంచిక స్పెషల్ –

ఆయన పుట్టింది మొదలుకొని ఆయన తల్లిదండ్రులకు ఎంతో విధేయుడై, తగ్గించుకొని, తల్లిదండ్రులు ఎలా చెప్పితే అలాగే చేస్తూ జీవించాడు. అంతేకాక మనుష్యుల దయలోను, వయస్సునందును, జ్ఞానమందును వర్ధిల్లుచూ పెరిగాడు. అందుకే ఆయన దేవుని కుమారుడుగా లోకరక్షకునిగా ఎదిగి అనేకులను రక్షించాడు.

పిల్లలు! మరి మీ తల్లిదండ్రులకు, టీచర్స్‌కు, సండేస్కూల్ టీచర్స్‌కు అలాగే మీ అన్నలకు, అక్కలకు లోబడి, తగ్గించుకొని **యేసుప్రభువు లాగ** ఉంటున్నారా?

పిల్లలు! యేసు లాగే ఉండాలి, యేసు లాగే బ్రతకాలి, అలా బ్రతికితే యేసులాగే మీరు కూడా అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు చేయగల్గుతారు. అలా చేయాలంటే ఆయనలాగే జీవించి, ఆయనలాగే బ్రతకండి. మీరందరు ఆలాగున జీవించి, దీవించబడి, ఆశీర్వదించబడి యేసులాగే జీవించునట్లు మేము ప్రార్థన చేస్తాము. మీరు కూడా ప్రార్థన చేసుకొండి.


**"GOD BLESS U CHILDREN"**

మీ జీవన్న

ఈ పత్రిక అందని వారు, కావలసిన వారు మీ అడ్రస్‌ను ఈ నెంబరుకు యస్.యం.యస్ చేయండి అలాగే ఈ పత్రికను పొందుకుంటున్నవారు రెన్యువల్ చేయించుకోగలరు. **9396235152**

# యేసును గురించి ప్రముఖుల సాక్ష్యం

### మహాత్మాగాంధీ :



క్రీస్తు జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ ఈ విధంగా మాట్లాడారు. "నిజానికి యేసుక్రీస్తు ఒక క్రిస్టియన్ మతస్థులకే చెందడు. సర్వమత వర్గాలవారు యేసుక్రీస్తును స్వకీయునిగా పరిగణింపవచ్చును. ఎందువలననగా ఆయన చేసిన బోధలు క్రిస్టియనుల సొత్తేగాదు. అది సర్వమానవజాతికి చెందుతుంది.

### రాజారామ్ మోహనరాయ్ :

సంఘ సంస్కర్త అయిన రాజారామ్ మోహనరాయ్ క్రీస్తును గురించి ఈ విధంగా పలికారు.



ఎ. నజరేయుడైన యేసు అనగా దైవకుమారుడైన మెస్సియా

బి. ఆయన వెలుగువలె పరిశుద్ధుడు. గొఱ్ఱెపిల్లవలే నిర్దోషి, ఆత్మల జీవాహారం, దేవదూతల కంటే ఉన్నతుడు, సత్యమునకు కారణభూతుడు, యూదుల యొక్కయు, అన్యజాతుల యొక్కయు, ఆత్మీయ యజమానుడు రాజునైయున్నాడు.

సి. మత తత్వములకు సంబంధించి నేను జరిపిన సుదీర్ఘమును, నిరంతరమైన అన్వేషణలోనుండి ఈ విషయాలు నేను గ్రహించగలిగాను.

డి. ఇతరుల బోధలకన్నా క్రీస్తు యొక్క ప్రబోధనలు సన్మార్గ సిద్ధాంతములకు చాలా ఉపయోగకరమును, వివేక సంపన్నుడైన మనుష్యుని యొక్క వినియోగమునకు అత్యంత ప్రాముఖ్యమైనవైయున్నవి.

### డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ :



యేసుక్రీస్తు జీవితము స్వీయానుభవము దేవుని గూర్చిన ప్రత్యక్షజ్ఞానానికి ప్రజల తార్కాణము. అతని ధర్మవర్తన భవ్యప్రవచనాలు దైవాంశ సంభరితాలు. జెరూషలేముకు అతడు ప్రయాణించే సన్నాహములో చూపిన సహనము, ప్రేమాదరములు, తొణికిసలాడే నిగర్వభాషణము, ధర్మప్రభోదము, అతని ఆత్మ యొక్క పరమ పవిత్ర స్వరూపాన్ని వెల్లడిస్తున్నాయి.

దైవజ్ఞానమంటే యేసును చారిత్రక పురుషుడుగా తెలిసికోవడము సువార్తలలో చెప్పబడినట్లు అతనిని దేవుని దూతగా విశ్వసించడము కాదు. దేవుని రాజ్యభావానికి క్రీస్తు చిహ్నము. చారిత్రక పురుషుడైన యేసుకు భిన్నమైన క్రీస్తు ద్వారా మోక్షము – స్వర్గ రాజ్యము సంప్రాప్తిస్తుంది. ఈ సత్యాన్ని గమనించి అనుసరించిన వారికి నాటికీ, నేటికీ, యేనాటికైనా క్రీస్తు, తత్వమహనీయత సు విధితమౌతుంది.

ఇంకా ఇలాంటి మహానుభావులెందరో గొప్ప సాక్ష్యములు పలికారు.

తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును, నిష్కళంకమైన భక్తియేదనగా దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను వారి ఇబ్బందులలో పరామర్శించుటయే... యాకోబు 1:27

JESUS COMFORT HOME

JESUS COMFORT HOME JC HOME Regd. No. 2009/84

జె.సి హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు

న్యూఇయర్ శుభాకాంక్షలు

జె.సి.హోమ్ లో పోషించబడుచున్న అనాధపిల్లలకు
మీరు కూడా సహాయం అందించవచ్చు.
సహకరించదలచిన వారు మమ్మును సంప్రదించండి

మాకు నూతన వస్త్రములు
బహూకరించిన కుటుంబాలకు
మా కృతజ్ఞతలు
ఇట్లు
మీ పిల్లలము




ముఖ్యంగా ఈ సంవత్సరపు **పిల్లల స్కూల్ ఫీజులు** ఇప్పటివరకు చెల్లించలేకున్నాము.
దయతో ప్రార్థించండి, వీలైతే కనీసం ఒక్కరు లేదా ఇద్దరికైనా లేదా మీకు నచ్చినంత మందికి
మీరే స్వయాన స్కూల్‌కి వెళ్ళి స్కూల్‌లో చెల్లించవచ్చు.

నిత్యావసరములు : రైస్, ఆయిల్, పప్పులు, కూరగాయలు, చికెన్, స్నాక్స్ మొ॥

S. Nageswara Rao, AC/No: 3061 2852 471, S.B.I, B.H.P.V Branch, VSP.

అడ్రస్ : మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక,ఎ.కె.సి కాలని,మల్కాపురం.
Malkapuram Police Station Backside, A.K.C.Colony, Malkapuram.

9396235152
9542786220

## జె.సి.హోమ్‌కు స్వాగతసుమాంజలి !

మీ కుటుంబములో జరిగే పుట్టిన రోజు,పెళ్ళి రోజు లేదా ఏ శుభ సంధర్భములో నైనా పిల్లలకు టిఫిన్,ఫ్రూట్స్,స్నాక్స్ లేదా ఆ రోజు భోజనం అందించి వారిని ఆనందింప చేయుటకు స్వాగతసుమాంజలి.

నూతన సంవత్సరము నిన్ను నూతనపరచదుగాని - నిత్యవాక్యము నిన్ను నూతన పరుస్తుంది



# ఎడిటో 'రియల్'

## స్థిర నిర్ణయమేనా!!!

ప్రభువు నందు ప్రియమైన ఆర్.సి.ఎఫ్ పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో వ్రాయునది ఏమనగా!

ప్రియులారా! నూతన సంవత్సర సిద్ధపాటులో మునిగి తేలుతూ, నూతన ప్రణాళికలు సిద్ధము చేసుకుంటూ, ఇంకా ఎన్నో నూతన ఆలోచనలు కల్గినవారై ఉన్నారు కదా; చాలా సంతోషము. కాని ఒక్క మాట ప్రతి సంవత్సరము న్యూఇయర్ కు ముందు ఇదే పద్ధతి చాలా మందిలో దొర్లాడుతుంటుంది కదా? నీవు అలాగే ఉన్నావా? అయితే అది సరియైన పద్ధతి కాదు. ఎందుకంటే ఇప్పటికే ఎన్నో సార్లు నిర్ణయాలు తీసుకొని తప్పిపోతున్నావేమో? అలా కాక ఈ సారియైన దృఢమైన నిర్ణయము తీసుకొని పట్టుదలతో, ఆ నిర్ణయమునకు కట్టుబడి ఉండ గలిగితే అప్పుడు దానికి తగిన ప్రతిఫలము పొందుకుంటావు.

కుక్క తన వాంతికి తిరిగినట్లు, పంది తిరిగి బురద కాలువకు తిరిగినట్లు కాక ఇప్పుడైనను స్థిరముగా ముందుకు కొనసాగు. మరి ముఖ్యముగా ప్రార్థన మరియు వాక్యపు జీవితాన్ని కల్గి దేవుని కొరకు రోషము కల్గి, పౌరుషము కల్గి జీవించ ప్రయత్నించండి. అప్పుడు ఆశగల ప్రాణాన్ని తృప్తి పరిచి, నిన్ను బహు తరములకు ఆశీర్వాదముగా దీవించి, ఆశీర్వదించి, బలపరుస్తాడు. జరిగిపోయిన వాటిని తలంచక వెనుకున్నవి మరచి ముందున్నవాటికై వేగిరపడుచూ పరుగెత్తుమన్న వాక్య ప్రకారము, దేవునికి లోబడి దైవచిత్తానుసారముగ జీవించు. ఆయన నిన్ను నిత్యము జీవింపజేస్తాడు.

జీవన్

## మేరీ క్రిస్మస్ అని ఎందుకు అనకూడదంటే...?

క్రిస్మస్ మొదలు ముగింపు వరకు ఎక్కడ చూసినా హ్యాపీ క్రిస్మస్, మేరీ క్రిస్మస్ అనే నినాదాలు బిగ్గరగా వినబడుతుంటాయి. హ్యాపీ క్రిస్మస్(Happy Christmas) అనే మాట బాగానే ఉంది కాని మేరీ క్రిస్మస్ (Mary Christmas) అనే మాట అనడం సరియైనదికాదు. తెలిసో తెలియకో మేరీ క్రిస్మస్ అంటుంటారు చాలామంది.

కానీ వాస్తవానికి మేరీ క్రిస్మస్ (Mary Christmas) అని పలకకూడదు. మేరీ క్రిస్మస్ అంటే మరియ క్రీస్తుని ఆరాధన అని అర్థం వస్తుంది. కాబట్టి హ్యాపీ క్రిస్మస్ అన్నప్పుడు మేరీ క్రిస్మస్ అని కాకుండా మెర్రీ క్రిస్మస్ (Merry Christmas) అని పలకాలి. మెర్రీ (Merry) అనగా సంతోషము ఎక్కువై హృదయం ఆనందంతో నిండి పొంగి పొర్లుతున్నప్పుడు పలికే ఆనందదాయకమైన మాట.

అందుకే ఇలా పలకాలి. ఇంతవరకు తెలియక మాట్లాడితే ఇకపైనైనా ఇలా పలకండి.

**హ్యాపీ క్రిస్మస్** (Happy Christmas)
**మెర్రీ క్రిస్మస్** (Merry Christmas)
**మెర్రీ క్రిస్మస్** (Merry Christmas)
**హ్యాపీ క్రిస్మస్** (Happy Christmas)

## క్రిస్మస్ లో దేవదూతలు

క్రీస్తు జననం సమయంలో దేవదూతల పరిచర్య మరువలేనిది. దేవదూతలు ఎవరెవరి దగ్గరకు వెళ్ళి దేవుడు చెప్పిన పని చేశాయో ఈ క్రింది విషయాలను చూద్దాం.

కన్యకయైన మరియతో - లూకా 1 : 26-38
నీతిమంతుడైన యోసేపుతో - మత్తయి 1 : 18-20
గొఱ్ఱెలకాపరులతో - లూకా 2 : 8-14
యోసేపుతో - మత్తయి 2 : 13
యోసేపుతో - మత్తయి 2 : 19-21

## తూర్పుదేశపు జ్ఞానులు ఏమి చేశారు ?

1. తూర్పు దిక్కున నక్షత్రాన్ని చూశారు
2. యెరూషలేమునకు ప్రయాణించి వచ్చారు
3. హేరోదు రాజునొద్దకు వెళ్లి ప్రశ్నించారు
4. బాలుడైన యేసును కనుగొన్నారు
5. అత్యానంద భరితులయ్యారు
6. శిశువైన యేసుకు సాగిలపడ్డారు
7. పూజించారు
8. బంగారమును, సాంబ్రాణిని, బోళమును కానుకలుగా సమర్పించారు

## యేసుక్రీస్తు ద్వారా నెరవేర్చబడిన ప్రవచనములు

| | | |
|---|---|---|
| 1. | ఆయన చిన్నపిల్లలచే ఆరాధింపబడును | కీర్తనలు 8:2; మత్తయి 21:16 |
| 2. | ఆయన యూదా గోత్రమునకు చెందినవాడైయుండును | ఆది॥ 49:10; హెబ్రీ॥ 7:14; ప్రకటన 5:5 |
| 3. | ఆయనకు ఇమ్మానుయేలు అను పేరు పెట్టబడును | యెషయా 7:14; మత్తయి 1:23 |
| 4. | ఆయన దావీదు కుటుంబమునకు చెందినవాడైయుండును | 2 సమూ॥ 7:12,13; లూకా 1:31-33; రోమా 1:3 |
| 5. | ఆయన కన్యక గర్భమున జన్మించును | యెషయా 7:14; మత్తయి 1:22,23 |
| 6. | ఆయన కొంతకాలముపాటు ఐగుప్తులో నివసించును | సంఖ్యా॥ 24:8; హోషేయ 11:1; మత్తయి 2:15 |
| 7. | ఆయన జన్మించిన స్థలము పసిపిల్లల వధతో శ్రమపడును | యిర్మీయా 31:15; మత్తయి 2:16-18 |
| 8. | ఆయన నజరేయుడని పిలువబడును | యెషయా 11:1; మత్తయి 2:23 |
| 9. | ఆయన బేత్లెహేములో జన్మించును | మీకా 5:2; మత్తయి 2:5,6; లూకా 2:4-6 |
| 10. | ఆయన అన్యులతో జ్ఞానముగా ప్రవర్తించును | యెషయా 9:1,2; 42:1-3; మత్తయి 4:12-16; 12:17-21 |
| 11. | ఆయన తండ్రినిగూర్చి ఆసక్తిగలవాడైయుండును | కీర్తనలు 69:9; 119:139; యోహాను 6:37-40 |
| 12. | ఆయన దేవుని ఆత్మతో నింపబడును | కీర్తనలు 45:7; యెషయా 11:2; 61:1,2; లూకా 4:18,19 |
| 13. | ఆయన అబ్రాహాము సంతతికి చెందినవాడైయుండును | ఆది॥ 12:3,7; 17:7; రోమా 9:5; గలతీ॥ 3:16 |
| 14. | ఆయన అనేకులను స్వస్థపరచును | యెషయా 53:4; మత్తయి 8:16,17 |
| 15. | ఆయన ఉపమానరీతిగా మాట్లాడును | యెషయా 6:9,10; మత్తయి 13:10-15 |
| 16. | ఆయన ఒక స్త్రీయందు జన్మించును | ఆది॥ 3:15; గలతీ॥ 4:4 |
| 17. | ఆయన స్వకీయులు ఆయనను తృణీకరించెదరు | కీర్తనలు 69:8; యెషయా 53:3; యోహాను 1:11; 7:5 |
| 18. | ఆయన విజయోత్సవముతో యెరూషలేములో ప్రవేశించును | జెకర్యా 9:9; మత్తయి 21:4,5 |
| 19. | ఆయన నిషేధింపబడిన మూలరాయిగా ఉండును | కీర్తనలు 118:22,23; మత్తయి 21:4 |
| 20. | ఆయన ఎన్ని సూచకక్రియలు చేసినను ఎవరును ఆయనయందు విశ్వాసముంచరు | యెషయా 53:1; యోహాను 12:37,38 |
| 21. | 30 వెండి నాణెములకొరకు ఆయన స్నేహితుడు ఆయనకు నమ్మకద్రోహము చేయును | కీర్తనలు 41:9; 55:12-14; జెకర్యా 11:12,13; మత్తయి 26:14-16; 21-25 |
| 22. | ఆయన దావీదు సింహాసనము నాక్రమించును | 2 సమూ॥ 7:11,12; కీర్తనలు 132:11; యెషయా 9:6,7; 16:5; యిర్మీయా 23:5; లూకా 1:1,32 |
| 23. | ఆయన సింహాసనము యుగయుగములు ఏలును, ఆయన రాజ్యము అంతము లేనిదైయుండును | దానియేలు 2:44; 7:14,27; మీకా 4:7; లూకా 1:33 |
| 24. | ఆయనకు "ముందుగా నడుచువాడు" ఒకరు ఉండును | యెషయా 40:3-5; మలాకీ 3:1; మత్తయి 3:1-3; లూకా 1:76-78; 3:3-6 |
| 25. | ఆయనను జ్ఞానులు ఆరాధించెదరు మరియు బహుమతులు బహుకరించెదరు | కీర్తనలు 72:10; యెషయా 60:3,6,9; మత్తయి 2:11 |

మరిన్ని వచ్చే సంచికలో....

## క్రిస్మస్ లోని ఆంతర్యం

ఒక రాజనగరులో ఒక ధనవంతుడు నివశించేవాడు. అతనికి ఎంతో ధనం. ఆస్తిపాస్తులున్నా పేదల ఆహారం భుజిస్తూ చినిగిపోయిన బట్టలు ధరించేవాడు. అందరూ అనేవారట మహా పినినారి అని, ఒకరోజు ఆ ధనవంతుడు చనిపోయాడు. అప్పుడు అతని వీలునామా అందరూ చదివారట. అది చదివాక అందరూ ఎంత ఆశ్చర్యపోయారంటే నమ్మండి. ఆయనను తిట్టినవారంతా ఇప్పుడు స్తుతిస్తున్నారు. ఎందుకో తెలుసా? అతని ఆస్తి, సంపద అంతా ఆ గ్రామంలో నీటిపారుదల కార్యక్రమాల కొరకు వ్రాసి చనిపోయాడు. ఆ ప్రకారమే దేవుని ప్రేమ హృదయాన్ని ఈ క్రిస్మస్ కాలం బయల్పరుస్తుంది కదా! దేవునిది ఎంతో ప్రేమా హృదయం, ఎంతగా అంటే యేసుక్రీస్తు ద్వారా మనకు సమస్తం అనుగ్రహించాలని.

**PRAYER OIL**

72 గం॥లు సంఘమంతా ఉపవాసముతో ప్రార్థించిన రివైవల్ యెరూషలేము ప్రేయర్ ఆయిల్ కొరకు సంప్రదించండి. రోగములు, బాధలు, దయ్యాలను పారిపోగొట్టగల శక్తివంతమైన ప్రేయర్ ఆయిల్

వివరములకు : 9542786220

సంవత్సరాలు మారుచున్నాయి - సరే - మరి నీ సంస్కారము ఎలా ఉంది ? - అది మార్చుకొంటే మంచిది

# అభివృద్ధి చూడాలంటే

**- ఫ్యామిలీ**

ప్రియమైన ఆర్.సి.ఎఫ్ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో వ్రాయునది ఏమనగా!

ఒక పక్షి ఒక స్థలము నుంచి మరొక స్థలములోనికి వెళ్ళడానికి పక్షి తనకున్న రెండు రెక్కల ఆధారముతోనే ఎగిరి అనుకున్న దానిని సాధిస్తుంది.

అదే విధముగా క్రైస్తవ జీవితము కూడా పక్షి తన రెక్కలను ఆధారముగా ఎగిరినట్లే, క్రైస్తవులు కూడా ప్రార్థన అనేది ఒక రెక్కగాను, వాక్యము అనేది మరొక రెక్క గాను భావించి అది ఎలాగైతే ఉన్నత స్థితికి చేరుతుందో, నీవు కూడా ప్రార్థన వాక్యము అనే రెండు రెక్కలతో ప్రార్థించి, వాక్యాన్ని ధ్యానించి దిన దినాభివృద్ధి కల్గి జీవించాలి. అభివృద్ధి బాటలోనికి నడిపించబడి, ఆశీర్వాదాలకు పాత్రులుగా మారి అనేకులకు మాదిరిగా నిలవాలి. అదే నీ జీవిత గమ్యం, లక్ష్యమైయుంటే అది ఎంతో మేలు, మనోహరము.



**ఆలోచన:** పక్షి ఎగురుటకు ముందు దాని గురి ఈ భూమి మీద నున్న వాటి అన్నిటికంటే నేనే ఎత్తైన స్థలములో ఉండాలనుకుని బయలుదేరుతుంది.

మొదట చిన్న చెట్టు పైకి ఎగిరి, ఆపై ఇంకా పెద్ద చెట్టుపైకి ఎగిరి, ఆపై కొండపైకెగిరి, తన రెండు రెక్కలను విపరీతముగా కాక నిమ్మళముగా రెండు రెక్కలను ఆడిస్తూ తను చేరాలనుకున్న స్థాయికి చేరుతుంది. చేరాక ఇక రెక్కలు ఆడించదు గాని బేలెన్స్‌డ్‌గా రెండు రెక్కలును చాపి హాయిగా నేను భూమిని, భూమిమీద నున్న వాటిని దాటి, ఇంతపైకి వచ్చి నేను నా లక్ష్యాన్ని సాధించాను అనే ఆనందముతో విహారయాత్ర చేస్తుంది.

ప్రియ కుటుంబమా! నీ రెండు రెక్కలు ప్రార్థన, వాక్యము కదా. ఎలా ఉంది నీ ఎగిరే విధానము. రెండు రెక్కలు సమానముగా ఎగురునట్లు ప్రార్థనా జీవితంలో, వాక్యపు జీవితములో సమానముగానే ఎదుగుచున్నావా? అవును అంటే నీకు విజయం నిశ్చయము. ఒకవేళ ప్రార్థనా అనే రెక్క గాని, వాక్యమనే రెక్క గాని ఏది, అనగా ప్రార్థన తక్కువైనా, వాక్యము చదువుట తక్కువైనా నీవు ఎదగలేవు, అభివృద్ధి పొందలేవు.

ఈ న్యూఇయర్ సిద్ధపాటులో భాగముగా నీ సిద్ధపాటు పై విధముగా ఉండగల్గితే పక్షిరాజు యౌవ్వనము వలె మీ యౌవ్వనము కొత్తదగుచుండునట్లు మేలుతో మీ హృదయమును తృప్తిపరచుచున్నాడు. ప్రియ కుటుంబమా!, మీరు కుటుంబములో ఏ పాత్ర పోషిస్తున్నా గాని, మీరు బలముగా ఉంటే కుటుంబమంతా బలముగానే ఉంటుంది. అలాగే మీరు ఆశీర్వాదకరముగా ఉంటే మీ కుటుంబమంతా ఆశీర్వాదకరముగానే ఉంటుంది. ఆలోచించక ఆచరణలో పెడితే అవే ఆశీర్వాదాపు ఆరంభము.



# లిటిల్ నాలెడ్జ్

ఫర్ కిడ్స్

## మత్తయి

### మత్తయి

గత సంచిక జవాబులు :-


1. మరియ. (1:18)   2. యోసేపుతో (1:18)
3. పరిశుద్ధాత్మ వలన (1:18)
4. దేవుడు మనకు తోడని అర్థము (1:18)
5. రక్షకుడని అర్థము (1:21)
6. యేసు (1:21)
7. నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము. ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది; ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపమునుండి ఆయనే రక్షించును (1:20,21)
8. తన ప్రజలను వారి పాపములనుండి రక్షించుటకు భూమి మీదకు పంపించారు (1:21)
9. యేసు (1:21)
10. యేసు జననవిధము గురించి ఉంది (1:18)

**గమనిక :** తల్లిదండ్రులారా! మీ పిల్లలకు జ్ఞానమును వృద్ధి చేయండి.

**1 వ అధ్యా॥ : 1 - 17 వచనములు**

1. యేసు తండ్రి పేరు ఏమిటి ?
2. 1వ వచనము ప్రకారము ఇది ఎవరి వంశావళి గురించి వ్రాయబడినది?
3. యూదులు బబులోనుకు కొనిపోబడిన కాలములో యోషీయా ఎవరిని కనెను?
4. బోయజు తల్లిదండ్రుల పేర్లు ఏమిటి ?
5. అబ్రాహాము మొదలుకొని దావీదు వరకు ఎన్ని తరములు?
6. యోసేపు తండ్రి పేరు ఏమిటి ?
7. ఉజ్జీయా ఎవరిని కనెను ?
8. దావీదు మొదలుకొని యూదులు బబులోనుకు కొనిపోబడిన కాలము వరకు ఎన్ని తరములు ?
9. అబ్రాహాము నుండి క్రీస్తు వరకు మొత్తము ఎన్ని తరములు ?
10. బబులోనుకు కొనిపోబడినది మొదలుకొని క్రీస్తు వరకు ఎన్ని తరములు ?

**ప్రతి నెల ఒక్కో అపోస్తులుల చరిత్ర ! చదివి ఆనందించండి**



# పరిశుద్ధ . ఫిలిప్పు

గత సంచిక తరువాయి...

ఫిలిప్పు అనేది గ్రీకు దేశపు పేరు. ఇది యూద జాతికి కూడ సంక్రమించింది. ఫిలిప్పు అంటే గుర్రములను ప్రేమించువాడు అని అర్థము. అలెగ్జాండరు తండ్రిని "ఫిలిప్ ఆఫ్ మాసిదోనియా" అని పిలిచేవారట. అప్పటినుండి ఈ పేరు సర్వసాధారణమైనది. అలెగ్జాండరు పాలస్తీనాను జయించిన తరువాత ఉత్తర గలిలయ ప్రాంతము గ్రీకుల ప్రభావమును విస్తరింపజేసెను. ఒకటవ శతాబ్ధములో ఇటు రేవియా ప్రాంతములో ఒక రాజును "ఫిలిప్ ది బెట్రాక్" అనేవారు. ఈ బెట్రార్కు ప్రాంతమునకు 'బెత్సెదాను' ముఖ్య పట్టణము.

అపోస్తులుడు పుట్టక పూర్వమే సుమారు 10 సం॥లకు ముందు బేత్సయిదా అను పేరు ఈ ప్రాంతమునకు వచ్చినది. **మన అపోస్తులుడైన ఫిలిప్పు ఈ ప్రాంతములో పుట్టాడు గనుక ఫిలిప్పు అను పేరు పెట్టుట సంభవించింది.** ఆ ప్రాంతములో గ్రీకుల ప్రభావము వుండేది. ఈ అపోస్తులుడు వారి మధ్య ఎక్కువగా పరిచర్య చేసాడు. ఇతడు **జెబులూను గోత్రికుడు** అని "బ్రిడ్జి" తెలియజేసాడు.

యోహాను 1:43 ప్రకారము "యేసుప్రభువు ఫిలిప్పును కనుగొని "నన్ను వెంబడించుము" అని చెప్పాడు. అతడు వెంబడించాడు. ఈ యౌవ్వనుడు ప్రభువుచే గుర్తించబడ్డాడు. నతనియేలు ఇద్దరూ మంచి స్నేహితులు. ఫిలిప్పు తన స్నేహితుడైన నతినియేలు దగ్గరకు (యోహాను 1:45) "ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలును ఎవరిని గూర్చి రాసిరో ఆయనను కనుగొంటిని. ఆయన యోసేపు కుమారుడైన, నజరేయుడైన యేసు అని చెప్పాడు.

**ఫిలిప్పు పరిశుద్ధమైన, విలువైన జీవితము**

యేసుప్రభువు ఆరోహణమైన తరువాత ఫిలిప్పు స్కిథియా ప్రాంతములో 20 సం॥లు దేవుని సేవ చేస్తూ అక్కడే నివాసమున్నాడు. ఇతడు కొంతకాలము షిగ్రియాలోని హియారో పోలిస్‌లో గూడా పరిచర్య చేసాడు. **అక్కడున్న ప్రజలు ఘట సర్పమును పూజించేవారు, ఉన్మాదులు. ఈ ఘట సర్పమునే డ్రాగన్ అంటారు.** ఇటువంటి విగ్రహారాధికులు బలియర్పణ స్థలానికి వెళ్ళి వారిపై కనికరపడి ఫిలిప్పు ప్రార్థనచేసి సిలువ మార్గము చూపుతూ ఆ సర్పమును గద్దిస్తూ ప్రార్థన చేయగా **ఆ ప్రాకెడి పురుగు, లేక పాము వారి అర్పణల ప్రదేశము క్రిందనుండి బిరబిరా బయటకు వచ్చి దర్గంధమును వెదజల్లుతూ వెళ్ళిపోయింది. అనేకులు ఆ దుర్గంధమును లేక విషవాయువును పీల్చుకొని మరణించారు. మరణించిన వారిలో ఆ ప్రాంతపు రాజ కుమారుడు కూడా వున్నాడు.** అయితే ఫిలిప్పు ఆ బాలునిపై కనికరం కలిగి **అతనిని బ్రతికించాడు.** ఇది చూచిన ఆ సర్ప పూజారులు ఫిలిప్పుపై కోపము తెచ్చుకొని ఫిలిప్పును బంధించి రాళ్ళతో కొట్టి, సిలువకు వ్రేలాడదీసి చంపారు. **ఫిలిప్పు తన ఆత్మను దేవునికి అప్పగించాడు. ప్రార్థన చేస్తూ మరణించాడు.** ఫిలిప్పు సమాధి హెయిరో పోలిస్‌లోని తురుష్క పట్టణములో గుర్తించారు. ఫిలిప్పునకు నలుగురు కుమార్తెలున్నారు. వారు కన్యకలుగానే ప్రభువు సేవ చేస్తూ చనిపోయారు. ఆ ప్రాంతములోనే వారి సమాధులు కట్టారని మెరిటానిస్ట్ ప్రోకస్ తన రాతలలో వ్రాసాడు.

ఫిలిప్పుతో బాటు ఆసియా మైనరులో ఆయా ప్రాంతాలలో క్రైస్తవ బోధ ప్రచారము జరిగింది. దేవాలయములు కట్టించబడ్డాయి. అనేక క్రైస్తవ కార్యక్రమములు కొనసాగించబడ్డాయి. ఇందుకు సాక్ష్యముగా లవొదికయ, కొలస్సి ప్రాంతములను చెప్పవచ్చును. పౌలు కొలస్సి పత్రికను ఇక్కడి దేవాలయమునుండే వ్రాసాడు. యోహాను ప్రకటన గ్రంథము వ్రాసేనాటికి ఆ ప్రాంతములో పౌలు కట్టించిన దేవాలయము యోహానుకు, ఫిలిప్పుకు పరిచర్యలో ఉపయోగపడింది.

గాల్స్ అనేవారు ఫ్రాన్సు దేశమునుండి వచ్చారు. వారు నివసించిన ప్రదేశానికి గలేషియా అను పేరు వచ్చింది. ఈ ప్రదేశంలో ఫిలిప్పు తన సేవా పరిచర్యను కొనసాగించాడు. **ఫిలిప్పుకు పూర్వము 80 సం॥ల కాలములో జూలియస్ సీజరు ఆ ప్రాంతములో 10 లక్షల మంది గాలులను చంపి ఆ ప్రాంతమును వశపర్చుకొన్నాడు.** వారి ప్రజలు నివసించుట కొరకు ఆ ప్రాంతమును బాగుగా అభివృద్ధి చేసాడు. వారు సుమారు 10సం॥ ఆ ప్రదేశములో స్వేచ్ఛగా జీవించారు. ఆ ప్రాంతమంత రోమా నాగరికతతో నిండిపోయింది. ఈ ప్రాంతము నుండే కైసరు రెండుసార్లు ఇంగ్లాండుపై దండయాత్ర చేసాడు. ఈ విధంగా ప్రసిద్ధి చెందుతున్నప్పుడు అపోస్తులులకు పరిచర్య ఈ ప్రాంతములో చేయటానికి అనుకూలమయింది. **ఫ్రాన్సుతో సత్సంబంధములు గల ఏకైక అపోస్తులుడు ఫిలిప్పు ఒక్కడే.**

ఈ ప్రాంతమునకు చెందిన మగ్దలేనే మరియ, లాజరు సహోదరీలు మరియ మార్తలు, ఫ్రాన్సులోని మార్సెలీసుకు చెందినవారు. వారు ప్రభువుని నమ్మి ఆయన పరిచర్య చేస్తూ ఈ ప్రాంతములోనే మరణించాడు. వారి సమాధులు ఇక్కడే ఉన్నాయి.

ఈ గాలు ప్రాంతము వారు అడవి మనుషుల లాంటివారు. డా॥విలియమ్ స్మిత్ తన గ్రంథమైన "డిక్షనరీ ఆఫ్ క్రిస్టియన్ బయోగ్రఫీ"లో ఫిలిప్పు మరియు పేతురు ఈ గాలు ప్రాంతములో ప్రభువు పరిచర్య చేసినట్టు వ్రాసాడు. ఈ గాలు ప్రజలే చివరకు ఫిలిప్పును సిలువ మరణము ద్వారా చంపారు. ఆ దినాలలో ఆ ప్రాంతమునందు మరణించిన వారిని నిట్టనిలువుగా పాతిపెట్టేవారు. గనుక ఫిలిప్పును నిట్టనిలువుగా గోతిని తీసి ఆయన కుమార్తెల సమాధుల ప్రక్కనే పాతిపెట్టారు.

ఫిలిప్పు బర్తొలొమయితో కలసి కొంతకాలము సేవ చేసాడు. ఫిలిప్పు కుమార్తెలకు ప్రవక్తిలను గౌరవముంది. వారు మరణించేవరకు కన్యకలుగానే పరిచర్య చేసారు.

పోప్ జాన్-3, ఫిలిప్పు దేహమును హెయిరోపోలిస్ నుండి తరలించి రోమా దేవాలయములో ప్రతిష్టించాడు. ఈ దేవాలయానికి "ది చర్చ్ ఆఫ్ ది అపోసల్స్" అని పేరు. ఇది 10వ శతాబ్ధం తరువాత ప్రాభవ్యములోనికి వచ్చింది. ఆ తరువాత దీనిని "ది చర్చ్ ఆఫ్ ది హోలి అపోజల్స్ ఫిలిప్స్ అండ్ జేమ్సు" అన్నారు. ఆ దేవాలయ పరిశుద్ధ స్థలము వద్ద ఆయన అస్తికలు భద్రపరచబడ్డాయి. ఆ గదిలో లభ్యమైన ఇతర అపోస్తులుల అస్తికలు, విడి భాగములు కూడా భద్రపరచబడ్డాయి.

# 'యూ' త్ ఫైర్ YOUTH FIRE

## జీవించుటకు... జయించు

### Passion 4 life...!

హలో ఫ్రెండ్స్!

2014 ఆఖరి నెలలో వున్నాం. ఈ సంవత్సరం అంతా ఎన్నో అనుభవాలు, ఎన్నో పాఠాలు, మరెన్నో సవాళ్ళు ఎదురయ్యాయి కదా. అవే మీ జీవితానికి పునాది. కొంతమంది ముందు జాగ్రత్తలో ఆచితూచి అడుగులు వేస్తే మరికొందరు జైతెరహో అంటూ నచ్చినట్లు చేస్తూ ముందు వెనుకా ఆలోచన లేకుండా కళ్ళు మూసుకుపోయి అంధకారానికి పరుగెడుతున్నారు. ప్రపంచ దేశాల్లోనే అత్యధికంగా యువత వున్న దేశం మనది. యౌవ్వనస్థులు బలవంతులు అని బైబిల్ చెప్తుంది. యువశక్తి ముందు ఏ శక్తైనా బలాదూర్! ఎందుకు ఇదంతా చెప్తున్నానంటే నీ యౌవ్వనం యేసు పాదాల చెంత పెట్టు ఆయన నీ జీవితాన్ని ఎలా మార్చగలడో చూడు. ప్రపంచంలో ఉన్న శాస్త్రవేత్తల్లో దాదాపు అందరూ దేవునికి తమ జీవితాలు అప్పగించిన వారే. ఉదా॥ సర్ ఐజక్ న్యూటన్... తన ప్రార్థన సమర్పణతో భూమి ఆకర్షణ సిద్ధాంతాన్ని కనుగొన్నాడు. అలాగే తిమోతి, ఐటి ప్రపంచంలో గొప్ప శకాన్ని మొదలుపెట్టాడు... ఇలా చెప్పుకుంటూ పోతే బిల్‌గేట్స్... కోకొల్లలు!.

సాతానుకీ నువ్వే కావాలి – యేసుకీ నువ్వే కావాలి. మరి నీ జీవితం ఎవరికి? ఎవరితో జీవిస్తావు? అపో.పౌలు "బ్రతుకుట క్రీస్తే" అన్నాడు. ఆయన ఒక గొప్ప సైన్యాధికారిగా మత గర్వంతో దేశగర్వంతో తానే గొప్ప తాను నమ్మిందే సత్యం అంటూ ఆది సంఘాన్ని హింసిస్తూ... నచ్చినట్లు బ్రతుకుతున్న సమయంలో యేసు ప్రత్యక్షం కాలేదా? నా ప్రాణమా తినుము త్రాగుము సుఖించుము అన్న ధనవంతుడికి గుణపాఠం చెప్పలేదా? నా జీవితం నా ఇష్టం. నాకు నచ్చినట్టుగా బ్రతుకుతాను అని అంటావా. సరే! నువ్వన్నట్టే!! ఏమి సాధించడానికి!!! పేరు ప్రఖ్యాతలా? ధన సంపదలా? ఐతే ఒక్కసారి బైబిలు చెప్పునది విను. "సమస్తము వ్యర్థము" "ఒకడు సర్వలోకాన్ని సంపాదించి తన ప్రాణం కోల్పోతే ఏమి ప్రయోజనము?" ప్రపంచ దేశాలన్నీ 30 సం॥లోనే జయించి, ఆఖరికి జయించడానికే రాజ్యాలు లేక సముద్రం దరికెళ్లి "సముద్రమా నువ్వుకూడా ఒక రాజ్యానివైతే నిన్నూ జయించే వాణ్ణి అన్న మహా అలెగ్జాండర్ (the great) ఒక దోమకాటుకు గురై చనిపోయాడు. ప్రపంచం అంతా జయించినా ఎంత గొప్పవారైనా సరే! తాను చనిపోతూ ఏమీ తీసుకుని పోవట్లేదు అని చెప్తూ– సమాధినుండి 4 రంధ్రాలు పెట్టండి నా 2 చేతులు, 2 కాళ్ళు వాటి నుండి బయటపెట్టి ఈ మహా అలెగ్జాండర్ ఏమీ తనతో తీసుకుని వెళ్ళలేకపోతున్నాడని చెప్పండి అన్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే Buddha died of diarrohoea ప్రపంచానికే జ్ఞానాన్ని బోధించే మహానుభావుడు. జ్ఞానోదయం పొందినవాడు, తాను తపస్సులో వున్నప్పుడు లోకకళ్యాణం, పాప ప్రక్షాలన ఎప్పుడు సంభవిస్తుందని, ఒకరు అడుగగా... అక్షరాలా 400 సం॥ల తరువాత ఒక వ్యక్తి దైవస్తుతునిగా అరుదిస్తాడు. ఆయన ద్వారా ఇది జరుగుతుంది అని క్రీస్తు ఆగమనాన్ని గూర్చి అనేక వేల వందల సం॥రాల ముందు ప్రవచించిన / ప్రత్యక్ష పొందిన వారిలో ఒకడిగా నిలిచాడు. ఆఖరుకి డయేరియాతో తనువు చాలించాడు...

యువశక్తి విశ్వప్రఖ్యాత **స్వామీ వివేకానంద** "క్రీస్తు దినాల్లో నేనుండుంటే ఆయన పాద దాసునిగా వుండి ఆయన వద్ద నేర్చుకునేవాణ్ణి" అన్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే స్వాతంత్ర్య యోధుడు మన జాతి పితామహుడు "గాంధీజీ" కూడా అద్భుతమైన క్రీస్తు బోధలకు విధేయుడై మత్తయి 5 అధ్యా॥ కొండ మీద ప్రసంగంలో చెప్పబడిన బోధల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టాడు! ప్రియ నేస్తమా ఇప్పుడు నీ వంతు... ఏ కోవను ఎన్నుకుంటావ్? యేసునా? లేక సాతానునా?? నేడే అనుకూల సమయం నేడే రక్షణ దినం. "దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకో" అని వాక్యం ఘోషిస్తోంది. కాదు కూడదు అని అంటావా, నా ఇష్టం నా జీవితం అంటావా? ఐతే ఒక్కసారి ఆలోచించు... నీవు నీ సొత్తు కాదు, క్రీస్తు రక్తంతో నిన్ను నన్ను కొనుకున్నాడు. **డార్విన్** కోతి నుండి మనిషి వచ్చాడన్న సిద్ధాంతం కనుగొని ఆఖరుకి ఈ సిద్ధాంతం ఎందుకు కనుగొన్నానా అనే వ్యధతో మరణించాడు. నాస్తికత్వం ఆరింభించినవాడు దేవుడా! అంటూ కన్నుమూసాడు. సినిమావాళ్ళు వ్యంగ్యంగా దేవుడా! అని... జయించడానికి కావల్సింది బలము కాదు జీవవాక్యం – యేసులాగ అంటూ ఆయన నామాన్ని వ్యర్థంగా పశుప్రాయులై అంటూంటే నువ్వుకూడా అనుకరిస్తావా? నిర్గమ॥ 20వ అధ్యా॥ ఆయన నామాన్ని వ్యర్థంగా ఉచ్చరింపకూడదు. వ్యర్థమైన వాటియందు మనసుంచకూడదు సుమా! ఒక్క నిమిషం కూడా వేస్ట్(వృధా)చేయకు. యేసుప్రభువు పగలంతా పరిచర్య చేసి రాత్రంతా ప్రార్థించేవారు. మరి మనం ఇంకెంతగా తండ్రితో గడపాలి... Dont waste your valuable time. **మిషనరీగా** అత్యంత గంభీరమైన – విస్తారమైన పరిచర్య చేసిన జాన్‌వెస్లీ తన 80వ సం॥లో కూడా ఉదయం 5 గం॥లకు లేచి ప్రార్థించి పరిచర్య చేసేవాడు. కనీసం రోజుకు ఇద్దరికైనా సువార్త ప్రకటించకుండా ఉండేవాడు కాదు. **రిచర్డ్ టమ్రాండ్** చేసిన చిన్న ప్రసంగం 14 సం॥ల కఠిన కారాగార శిక్షను అనుభవించాల్సి వచ్చినా సరే, శరీరంలో ఎన్నో ఎముకలు విరిగినా సరే, **క్రీస్తే దేవుడు - యేసే రక్షకుడు** అని సాక్షిగా నిలిచాడు. ఆయన భార్యే ఆయనను క్రీస్తు కొరకు రోషం కలిగి లే అని బలపర్చింది. అదే రీతిగా అపో॥ **యోహాను శిష్యుడైన పాలీకార్పు** పెట్రోల్ కంటే వేగంగా మండే ఆయిల్‌తో కాల్చి చంపుతున్నా, యేసే దేవుడు, యేసే రక్షకుడు అని, ఆకాశాన్ని తెరచి క్రీస్తు స్వరాన్ని ఆకాశం నుండి ప్రజలందరికీ, ఆ రోమా సామ్రాజ్యానికీ విన్పించాడు.

ప్రియ చదువరీ!, ఇక నీ విషయం ఏమిటి? ఏమి కోరుకుంటావు? ఎటువైపు నీ పయణం. మన దేశ ప్రధాని USA వెళ్ళి ఒబామాకి భగవత్‌గీత నివ్వడం జరిగింది. మరి మన ప్రధానికి బైబిల్‌నిచ్చేది ఎవరు? క్రిందటి నెల PRAY FOR VIZAG పేరుతో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి బైబిలు బహుకరించాం! అలాగే రానున్న దినాల్లో భారత ప్రజలందరికీ... నాయకులందరికీ సర్వ దేశాలకూ ఈ క్రీస్తు రక్షణ సువార్త... ప్రకటించే బాధ్యత తీసుకుంటావా? యువజనమా! చేయీ చేయీ కలుపుదామా? సర్వలోకానికీ వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించమన్న యేసు ఆజ్ఞను పాటిద్దామా? అలనాడు... పాలికార్డు... ఆ తరువాత రిచర్డ్... మొన్న ఒడిశాలో గ్రహంస్టేన్... నిన్న... ఏసన్న గారు, డీజియస్ దినకరన్ గారు, స్టూవర్టుపురం సుధాకర్ గారు, అరుల్ రాజ్ గారు, ఆర్ఆర్‌కె మూర్తి గారు, జాషువా డేనియల్ గారు... మరి నేడు ? ? ? నువ్వు నిలబడతావా? దేవునికోసం అరిగిపోయినా పర్వాలేదు గాని తుప్పుపట్టిపోకూడదు అన్న విలియం కేరిలా.. ప్రభువా! లోకాన్నీ పాపాన్నీ పెంటతో ఎంచుకునే 100 మంది యౌవ్వనస్థులను ఇవ్వు, ప్రపంచాన్ని నీ పాదాల వద్ద కానుకగా తెచ్చిపెడ్తా అన్న మహా మిషనరీగా... రక్తం కారుతున్నా... అడవుల్లో... ఎడారుల్లో... కొండ కోనల్లో... క్రీస్తు సామ్రాజ్యస్థాపనార్థం పరుగులు తీసిన **సాధూసుందర్ సింగ్** వలె... సోదరుడా లే! సోదరీ లే!! తమ్ముడూ, చెల్లీ, అన్నా, అక్కా... గడ్డం పట్టుకుని బ్రతిమాలి చెప్తున్నా, దయచేసి ఈ న్యూఇయర్‌లలో ఓ గొప్ప సంచలనాత్మక, ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకో. దేవుడు మన కొరకు క్రీస్తును బహుమతిగా ఇస్తే, నేడు మనల్ని మనంగా ఆయనకు బహుమతిగా అర్పించుకుందాం!..

మొదట పరమతండ్రికి, తరువాత ఆత్మీయ తండ్రికి, ఆ తరువాత శారీరక తండ్రికి దుఖాన్ని కల్గించకు! Never.. and Never let your life got in to the darkness. ఇహలోక మాలిన్యం అంటకుండా జీవించు... జయించు...

"జయించువానికి జీవకిరీటమిచ్చెదను"; "నేను లోకమును జయించిన ప్రకారము మీరునూ జయించండి". ఇంతకీ నా గురించి చెప్పలేదు కదూ...! జీవన్‌ని అడగండి! Real Christian Family అందరికి New Year Greetings!!! తో మీ,... Google లో వెతికితే దొరకనిదేది లేదు! ఐతే బైబిల్‌లో విషయాలు Google లో వెదికితే... చాలా వరకూ దొరకడం లేదట...వింతైన విషయం ఏమిటంటే Google లోవన్ని బైబిల్‌లో వున్నవేనట! టాటా... బైబై... మళ్ళీ మరొక వినూత్న విషయంతో... వింతైన సమాచారంతో... కలుస్తాను!

**వచ్చే నెల మీ కోసం...**


**ఎన్ని శాస్త్రాలు – ఎందరు జ్ఞానులు**

**Passion 4 education...**

Gteam Krupal @ FB / Twitter / Orkut / Gmail / Youtube
703654880 3 / 4 / 5

**Founder / Director :**
gteaminternational.org;
generatinggenerations4god

## బైబిల్ బ్రెయిన్



### పరిశుద్ధ గ్రంథములోని 10 అతి చిన్న పుస్తకములు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | **3 యోహాను** | - 1 అధ్యాయము, | 14 వచనములు, | 299 మాటలు |
| 2. | **2 యోహాను** | - 1 " | , 13 " | , 303 " |
| 3. | **ఫిలేమోను** | - 1 " | , 25 " | , 445 " |
| 4. | **యూదా** | - 1 " | , 25 " | , 613 " |
| 5. | **ఓబద్యా** | - 1 " | , 21 " | , 670 " |
| 6. | **తీతుకు** | - 3 " | , 46 " | , 921 " |
| 7. | **2 థెస్స** | - 3 " | , 47 " | , 1042 " |
| 8. | **హగ్గయి** | - 2 " | , 38 " | , 1131 " |
| 9. | **నహూము** | - 3 " | , 47 " | , 1285 " |
| 10. | **యోనా** | - 4 " | , 48 " | , 1321 " |

## డోంట్ వర్రీ ...

బాబి మెక్ ఫెర్రిన్ అనే వ్యక్తి అమెరికా దేశానికి చెందినవాడు. ఇతడు పాటలు వ్రాయుగలడు. చక్కగా పాడగలడు. ఆయన వ్రాసిన పాటలలో "డోంట్ వర్రి – బి హ్యాపీ (Dont Worry - Be Happy)" అనే పాట చాలా ప్రసిద్ధిగాంచింది. 1988 వ సంవత్సరంలో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జార్జి డబ్ల్యు బుష్ యొక్క తండ్రి జార్జి హెచ్.డబ్ల్యు బుష్ నిలబడ్డారు. తన ఎన్నికల ప్రచారములో థీమ్ సాంగ్‌గా ఆయన ఈ పాటను ఎన్నుకున్నారు. ఈ పాట సర్వ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. తన పాట అందరూ పాడుకుంటున్నప్పుడు ఆ రచయిత ఎంత సంతోషించి ఉంటాడో మనం ఊహించవచ్చు. కానీ అతడు చివరికి ఆత్మహత్య చేసుకొని జీవితాన్ని ముగించాడు. 'డోంట్ వర్రీ బి హ్యాపీ' అనే అద్భుత గీతాన్ని రచించి ఆలపించిన బాబి మెక్ ఫెర్రిన్ ఆ సంతోషము లేకే ఆత్మహత్య చేసుకున్నాడు. యేసు ఈ లోకంలో జన్మించింది తన శాంతిని, మనందరికీ అనుగ్రహించడానికే.

ఈ లోకములో ఎంతటి వారివైనా, ఎంత ధనం ఉన్నా, యేసు లేకపోతే అదంతా సున్నా. అందుకే నేడే యేసును స్వంతరక్షకునిగా అంగీకరించు

## క్రిస్మస్ తాత గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్

క్రిస్మస్ తాత అనబడిన సెయింట్ నికోలస్ ఎటువంటి రికార్డులు సాధించలేదు. కాని అతని పేరు మీద ఇప్పటివరకు మూడు గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ ఉన్నాయి. వాటిని చూద్దాం.

**1.** కెనడా దేశంలోని జీన్‌గయ్ అనే 77సం॥ల వ్యక్తికి క్రిస్మస్ తాత అంటే చాలా ఇష్టం. అందుచేత ఆయన 25,189 రకాల శాంతాక్లాజ్ ఆధారాలను సేకరించాడు. వాటిలో బొమ్మలు, చిత్రపటాలు, పోస్టర్లు ఉన్నాయి. వాటిని సేకరించడానికి ఆయనకు 22సం॥ల సమయం పట్టింది. ప్రపంచంలో అతిపెద్ద శాంతాక్లాజ్ ఆకారానికి సంబంధించిన సేకరణగా ఇది గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది.

**2.** పోర్చుగల్‌లో ఒకేచోట 14,963 మంది శాంతాక్లాజ్ దుస్తులు ధరించి కవాతు చేసి గిన్నిస్ రికార్డు సృష్టించారు. దీనికోసం నిర్వాహకులు 19వేల దుస్తులు సిద్ధం చేశారు. పాల్గొన్న వారంతా విరాళాలు ఇస్తే వాటితో పేద పిల్లలకు కానుకలు ఇచ్చారు.

**3.** అమెరికాలోని డౌన్‌టౌన్‌లో ఒకేసారి ఒకేచోట 872 మంది శాంతాక్లాజ్ టోపీలను పెట్టుకొని గిన్నిస్ రికార్డు సృష్టించారు.



### ప్రార్థించండి

దయతో ప్రార్థించండి! ఈ పత్రిక అభివృద్ధి కొరకు, అనేకులకు ఆశీర్వాదకరముగా నుండునట్లు ఆర్థిక సహాయము కొరకు, ఎడిటర్‌కు జ్ఞానాభివృద్ధి కొరకు మీ అనుదిన ప్రార్థనలో దయతో జ్ఞాపకం చేసుకొనండి.

సువార్త ప్రకటించాలనే ఆశ వుందా?
అయితే కాల్ చెయ్యండి :
**9966353664.**

## వింత విషయం

ప్రతీ సంవత్సరం క్రిస్మస్ సమయంలో అమెరికాలో డెడ్ లెటర్ ఆఫీసుకు వేలకొలది ఉత్తరాలు వస్తుంటాయి. ఇవన్నీ ఎవరికి వ్రాయబడ్డాయో తెలుసా? క్రిస్మస్ తాత అనబడే శాంటాక్లాజ్‌కి. ఎక్కువ పిల్లలు వ్రాసే ఈ ఉత్తరంలో వారి కోరికల జాబితా వ్రాయబడి ఉంటుంది. ఆ మధ్య ఒక సంవత్సరం అన్ని ఉత్తరాలు విప్పి చదివినప్పుడు అన్ని వేల ఉత్తరాలలో ఒక్కటిమాత్రమే కృతజ్ఞత తెలుపుతూ వ్రాసిన ఉత్తరం ఉందట.

నా(దేవుని) మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థములు భుజించుడి - యెషయా 55:2

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి
పాఠకులకు, క్రైస్తవ నాయకులకు, సేవకులకు
మరియు విశ్వాసులకు....
**నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**అల్ఫా ఓమెగా**
**కేటరింగ్ & కుకింగ్**
అతి తక్కువ ధరకు కేటరింగ్ చేయబడును
ప్రొ॥. ఎఫ్రాయిమ్ సెల్: 9704569906
డో.నెం: 23-8 27, సింహగిరి కాలని,గాజువాక -26

## క్రీస్తు జననము గురించి 8 దైవికమైన ప్రకటనలు

| | | |
|---|---|---|
| 1. | జెకర్యాకు | లూకా 1:17, 76 |
| 2. | మరియకు | లూకా 1:31, 35 |
| 3. | ఎలీసబెతుకు | లూకా 1:41-43 |
| 4. | యోసేపునకు | మత్తయి 1:20, 21 |
| 5. | గొర్రెల కాపరులకు | లూకా 2:10-12 |
| 6. | తూర్పు దేశపు జ్ఞానులకు | మత్తయి 2:1, 2 |
| 7. | సుమెయోనుకు | లూకా 2:25-32 |
| 8. | అన్న అను ప్రవక్త్రికి | లూకా 2:38 |

**క్రీస్తు నీలో జీవిస్తే నీ జన్మకు అర్థము ఉంటుంది**

## క్రీస్తు కన్యకు జన్మించుటకు గల 14 కారణములు

| | | |
|---|---|---|
| 1. | ప్రవచనమును నెరవేర్చుటకు | - ఆది॥ 3:15 |
| 2. | నలిగినవారిని విడిపించుటకొరకు | - లూకా 4:18 |
| 3. | ప్రభువు హితవత్సరము ప్రకటించుట కొరకు | - లూకా 4:19 |
| 4. | ఆదాము సంతతిపైగల శాపమును తప్పించుట కొరకు | - రోమా 5:12 |
| 5. | అగోచరమైన దేవుని వెల్లడిపరచుటకు | - యోహాను 1:18; 14:9 |
| 6. | విశ్వాసులకు నిత్యజీవము నిచ్చుట కొరకు | - యోహాను 3:36; 10:10 |
| 7. | తండ్రియైన దేవుని మహిమపరచుట కొరకు | - యోహాను 13:31;14:13; 17:4 |
| 8. | సాతానును నశింపజేయుట కొరకు | - హెబ్రీ॥ 2:14; 1 యోహాను 3:8 |
| 9. | దావీదుతో చేసికొనిన నిబంధనకు హామి | - 2 సమూ॥ 7:8-17; లూకా 1:31-33 |
| 10. | మనుష్యుని దేవునితో సమాధానపరచుట కొరకు | - 2 కొరింథి॥ 5:19; హెబ్రీ॥ 2:17; |
| 11. | విశ్వాసులకు మాదిరిని ఏర్పాటు చేయుటకొరకు | - 1 పేతురు 2:21; 1 యోహాను 2:6 |
| 12. | మన పాపములను పరిహరించుటకు సిలువలో విమోచన క్రయధనముగా తన్నుతాను సమర్పించుకొనవలెను | - మార్కు 10:45; హెబ్రీ॥ 2:9; 10:4,5,10,12; |
| 13. | విశ్వాసులకు ఒక ప్రధాన యాజకుని ఏర్పాటు చేయుటకొరకు | - హెబ్రీ॥ 2:17; 3:1 |
| 14. | బీదలకు సువార్త ప్రకటించుట కొరకు, చెరలోనున్నవారిని విడిపించుటకొరకు, గ్రుడ్డివారిని స్వస్థపరచుటకొరకు | - లూకా 4:18 |

## X-Mas అని అనకూడదు! ఎందుకు?

- 1వ పేజి తరువాయి ....

సాధారణంగా శాస్త్రవేత్తలు ఒక వ్యక్తిని గూర్చిగానీ, ఒక పదార్థాన్ని గూర్చి గాని లేక ఒక విషయాన్ని గూర్చి గాని వివరంగా వారికి తెలియన ప్పుడు ఆ వ్యక్తిని లేక ఆ పదార్థాన్ని ఇంగ్లీషు భాషలో (X) అనే అక్షరంతో పిలుస్తారు. గణిత శాస్త్రంలో కూడా కొన్ని సమస్యలను సాధించేటప్పుడు తెలియని దానిని X అనే అక్షరంతో సాధించడం మొదలుపెడతారు. రాంట్జన్ అనే శాస్త్రవేత్త రకరకాలైన కిరణాలతో ప్రయోగాలు చేస్తూ ఒక రకం కిరణాలు మానవ శరీరం గుండా కూడా ప్రయాణం చేయగలవు అని తెలుసుకున్నాడు. కానీ ఆ కిరణాలు ఏమిటో అవి ఎలా పనిచేస్తున్నాయో ఆయనకు తెలియదు. కనుక రాంట్జన్ ఆ కిరణాలకు X-కిరణాలు అని పేరు పెట్టాడు. నేటికి వాటికి ఎక్స్‌రే అనే పేరే సార్థకమై పోయింది.

పై సంఘటనలను బట్టి మనకు తెలియని దానిని ఎక్స్ అంటాము అనే విషయం అర్థమయింది.

**క్రిస్మస్ అంటే**

Christ+Mas = క్రీస్తు ఆరాధన అని అర్థం

**ఎక్స్‌మస్ అంటే**

X + Mas = తెలియని వ్యక్తికి ఆరాధన అని అర్థం

Happy X-Mas అంటే తెలియని వ్యక్తికి జరిగించే ఆరాధన శుభాకాంక్షలు అని అర్థం. ఈ మాటలు పలకడం వలన యేసును ఎంతగా అవమానపరుస్తున్నామో గమనించాలి. మన కొరకు పరమును విడచి భువికి వచ్చిన యేసు ఎవరో మనకు తెలియదా? మన పాపములను భరించడానికి దీనునిగా జన్మించిన రక్షకుడైన యేసయ్య ఎవరో మనకు తెలియదా? మనకు తెలుసుకదా? కాబట్టి మనం క్రిస్మస్ చెయ్యాలి, గాని ఎక్స్‌మస్ కాదు. హ్యాపీ క్రిస్మస్ అని పలకాలి గాని హ్యాపీ ఎక్స్‌మస్ అని కాదు. మన జీవితంలో జరుగవలసింది క్రిస్మస్ గాని ఎక్స్‌మస్ కాదు.


కొంతమంది చేసే క్రిస్మస్ పండుగలు క్రిస్మస్‌లుగా జరుగడంలేదు. ఎక్స్‌మస్ పండుగలుగా జరుగుతున్నాయి. జాగ్రత్త నీవు చేస్తున్నది క్రిస్మస్సా? ఎక్స్‌మస్సా? ఇకనైనా సరిచేసుకో! అలాగే సరిచేయి.
















పాఠకులకు మరియు కాలేజ్ విద్యార్థులకు **నూతన సంవత్సర శుభాకాంక్షలు**

మీకు చదువు విషయంలో ఏ అర్హత లేకపోయిన 7 సం॥ల సేవా అనుభవం కలిగిఉంటే మాయొద్ద B.Th sp ని 12 సం॥ల సేవా అనుభవం కలిగినచో B.D. spని మీఇంటి వద్దనుండే చదువుకొని సర్టిఫికేట్ సంపాదించుకొనండి

ఉద్యోగస్తులకు సుభవార్త కరెస్పాండెన్స్ కోర్స్ ద్వారా మీరు మీ ఇంటి వద్దనుండే వాక్యములోనున్న నిరూపించబడి నిర్ధారణచేయబడిన సత్యములను నేర్చుకొనుటతోపాటుగా బైబిల్ డిగ్రీలను కూడ సంపాదించుకొనవచ్చును

అంతర్జాతీయ విలువలతోకూడిన యూనివర్సిటీ వారి ఆమోదపు సర్టిఫికేట్‌ను పొందుకొనగలరు

| Our Specialization Courses | ప్రతీ కోర్స్‌లోను మా పరిశోధనలు | క్లాసస్ జరుగు పద్ధతులు |
|---|---|---|
| 1. Bachelor of Theology | 1. బైబిల్ లో సమస్యాత్మక విషయాలపై | 1. కరెస్పాండెన్స్ కోర్స్ లు |
| 2. Bachelor of Divinity | 2. డినామినేషన్స్ సిద్ధాంతాలపై | 2. కాలేజ్‌లో రెగ్యులర్ తరగతులు |
| 3. Mastor of Divinity | 3. తప్పుడు సిద్ధాంతాల ప్రమాదాలపై | 3. వారమునకు ఒక్క రోజు తరగతులు |
| 4. Mastor of Theology | 4. నూతనముగా కనిపెట్టే మర్మాలపై | |
| 5. Biblical Ph.D | | |

అన్ని కోర్స్‌లకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

వాక్యములోనున్న సత్యాల పరిశోధనలో రాజీపడని, రాజీలేని బోధలకొరకు ఆశక్తి గలవారు మా ఫోన్ నెంబర్లద్వారా మమ్ములను వెంటనే సంప్రదించండి



BIBLE DOCTRINES RESEARCH COLLEGE
Regd No: 106/2011
Dr.K.Raju
DIRECTOR
Affiliated by UNITED THEOLOGICAL RESEARCH UNIVERSITY, – Hyderabad,
UTRU has approved an accredited by International Christian Education Association - USA
Contact us:7794944197, 9505526710, New Karasa Main Road, Visakhapatnam, A.P. INDIA

ఆర్. సి. యఫ్.
బెస్ట్‌విషస్
మీ కుటుంబీకులకు
స్నేహితులకు
శ్రేయోభిలాషులకు
పుట్టిన రోజు
పెండ్లిరోజు
వార్షికోత్సవం
పదవీ విరమణ
విదేశీయానం
ఇంకా ఇతర
శుభాకాంక్షలను
ఆర్. సి. యఫ్. బెస్ట్ విషస్
ద్వారా తెలియజేయండి
వివరములకు
సెల్: 9396235152,
8519929111, 222

## సమాధానకర్తయగు దేవుడు మీకు తోడైయుండును గాక !

RNI -AP TEL/2013/48347




## రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

పాఠకులకు, క్రైస్తవ నాయకులకు, సేవకులకు,
మన్నా గ్రూప్ వారందరికి మరియు మన్నా చర్చ్ విశ్వాసులకు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

మన్నా ఫుల్
గాస్పల్ మినిస్ట్రీస్,
శ్రీనగర్,
గాజువాక,
విశాఖపట్నం.


రెవ॥పి.పీటర్ & ఫ్యామిలి




ఆర్.సి.ఎఫ్ పాఠకులకు, క్రైస్తవ నాయకులకు, సేవకులకు మరియు ఐ.పి.సి సంఘ సభ్యులకు

## న్యూఇయర్ శుభాకాంక్షలు

President:
Rev & B.R.Anand Kumar
9849129063
Secretary
Bro.Chiranjeevi Yagati
9848480618
Jt.Secretary
Bro.T.Pradeep
9701348805
Vice President
Bro.R.James
9493639114
Treasurer
Bro.B.Kumar
9701347622
Jt.Treasurer
Bro.T.Philemon
9912710963

IPC CHURCH



Elders:
Bro.Ch.George
Bro.G.Suguna Ratnam
Bro.Y.Dasu

Advisors:
Bro.G.Robert
Bro.K.David Raju
Bro.U.Jeeva Ratnam

and All Senior Believers and Church Members


# REAL CHRISTIAN FAMILY

**HEAD OFFICE :** # 8-11-23, Beside Latha Hospital, Old Gajuwaka, VSP-26.AP. Email : rcf2011mnm@gmail.com

**BRANCH OFFICE :** PO.Box No:1130, Malkapuram, VSP -11

పాఠకులకు, ప్రకటనదారులకు
న్యూఇయర్ శుభాకాంక్షలు - ఎడిటర్


# UNITED CHURCH

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి
పాఠకులకు, క్రైస్తవ నాయకులకు, సేవకులకు
మరియు యునైటెడ్ సంఘ సభ్యులకు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



| | |
|---|---|
| Rev.P. PETER MANOHAR M.A.,B.D.,M.min<br>Pastor : 9603779785 | N. MARTIN LUTHER M.A.,B.L<br>Deacon Board Chairman:9885403554 |
| K. PRASAD KUMAR<br>Treasurer : 9640738992 | P. SUVARNA RAJU B.A.,P.G.D.M.M<br>Secretary : 9247417775 |

యునైటెడ్ చర్చి, మల్కాపురం (పోస్ట్), విశాఖపట్నం - 11. ఫోన్: 0891 - 2709634


నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడు నీకు తోడైయుండును గాక!

*Printed, Published, Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital , Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Ph : 9396235152. Printing : SRI NEW TEC PRINT NEEDS.*